LVPEI
So that all may see
L V Prasad Eye Institute

## కార్నియా మార్పిడులలో ప్రపంచానికి దారిచూపిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

## ప్రపంచంలోనే అత్యధికంగా 50,000కు పైగా కార్నియా మార్పిడులు చేసారు

**పత్రికా ప్రకటన**

**హైదరాబాద్, సెప్టెంబర్ 9, 2024:** ప్రపంచంలో ఏ సంస్థకూడా ఎన్నడూ సాధించని విధంగా అత్యధిక కార్నియా మార్పిడులు చేసిన విశిష్టతను ఎల్విపిఇఐలోని శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ సాధించింది. 1987లో స్థాపించినప్పటినుంచి ఎల్విపిఇఐ 50,000కు పైగా కార్నియా మార్పిడులు చేసింది.

శ్రద్ధాపూరితమైన మా వైద్యుల మరియు విస్తారిత బృందం మరియు ప్రపంచవ్యాప్తంగా తమ నిధులు, సమయం మరియు ప్రతిభను ఉదారంగా వెచ్చించే మా మద్దతుదారులు మాపై ఉంచిన విశ్వాసంవలన ఈ బృహత్తరమైన విజయం సాధ్యమయింది. ఇదంతా తమ శోక సమయంలో కార్నియా దాతల కుటుంబాలు చూపిన ఉదారతవలన మాత్రమే సంభవమయింది.

ఎల్విపిఇఐలో రూపొందించబడిన అత్యుత్తమ కేంద్రాలలో మొట్టమొదటిది శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ (ఎస్ఎస్సిఐ). ఒక ప్రపంచ వనరుల కేంద్రంగా ఆశించబడిన ఈ కేంద్రం ప్రపంచంలోని కార్నియా వైకల్యం మరియు అంధత్వ కారణాలు మరియు రూపాలన్నిటినీ ప్రభావితం చెయ్యడానికి పనిచేస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా కార్నియా సంరక్షణా సౌకర్యాల సామర్థ్య నిర్మాణం మరియు అభివృద్ధికై ఒక పెద్ద వనరు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద కార్నియా సేవలలో ఒకదానిని నిర్వహిస్తున్నది, సంరక్షణ నాణ్యత మరియు అందుబాటుకు గణనీయమైన సహకారాన్ని అందిస్తున్నది, అధిక నాణ్యతగల శిక్షణ కార్యక్రమాలు మరియు పరిశోధనలో అగ్రగామిగా ఉంది.

ఈ విజయానికి పునాది ఎల్విపిఇఐ నేత్రనిధి వ్యవస్థ. దక్షిణ మరియు తూర్పు భారతదేశంలో వ్యాపించిన, నాలుగు నేత్రనిధులు (రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి – హైదరాబాద్, మొహ్సిన్ నేత్రనిధి – విశాఖపట్నం, దృష్టి దాన్ నేత్రనిధి – భుబనేశ్వర్, టికెఈబి – విజయవాడ) ప్రస్తుతం ప్రతి సంవత్సరం 12,000కు పైగా నేత్రదానాలను అందుకుంటున్నాయి. వీటి సఫలతవలన, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిషా రాష్ట్రాలలో కార్నియా మార్పిడులకొరకు వెయిటింగ్ లిస్ట్ లేదు.

1989లో స్థాపించబడినప్పటినుంచీ, రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి (ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో అతి పెద్దది) 510000కు పైగా కార్నియాలను భద్రపరిచే మాధ్యమం (ఎంకె మీడియం) వయల్స్ ఉత్పత్తి చేసింది మరియు 129500+ కార్నియాలను సేకరించింది.

మా స్థాపనాధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావు తన భావాలను వ్యక్తీకరిస్తూ, “మేము ఈ ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు, అనేక సంశయవాదులు మమ్మల్ని నిరుత్సాహపరిచారు. ఈ శంకించేవారినందరినీ తప్పుగా నిరూపించినందుకు నేను సంతోషిస్తున్నాను. అనేక మెలికలు మరియు మలుపులతో కూడి, ప్రతి మలుపులో నేర్చుకున్న పాఠాలతో జరిగింది ఈ ప్రయాణం. సంవత్సరాలుగా అవిరామంగా పనిచేసిన నా బృందాన్ని చూసి నేను గర్విస్తున్నాను, ఈ మైలురాయి చేరిన సందర్భంగా వారిని అభినందిస్తున్నాను,” అన్నారు.

ఎల్విపిఇఐ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్ ఈ మహత్వపూర్ణ సమయంలో తన భావాలను పంచుకుంటూ, “ఈ మైలురాయి డా జి ఎన్ రావు దృఢ సంకల్పం మరియు తమ సమయం, ప్రతిభ మరియు ధనంతో మాకు మద్దతునిచ్చిన భారతదేశంలోని మరియు విదేశాలలోని అనేక వ్యక్తులు, సంస్థలవలన సాధ్యమయింది. వారి మద్దతు మరియు మార్గదర్శకత్వానికి వారిలో ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు. ఈ అద్భుతమైన బృందాన్ని చూసి నేను గర్విస్తున్నాను,” అన్నారు.

శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా ప్రవీణ్ వడ్డవల్లి సంస్థ లక్ష్యాన్ని పునరుద్ఘాటిస్తూ “కార్నియా వ్యాధుల ఫలితంగా వచ్చే కంటి సమస్యలకు సరైన చికిత్స అందుబాటును కొనసాగించడంపై శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ కేంద్రీకరిస్తుంది,” అన్నారు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ):** 1987 సంవత్సరంలో “అవసరమున్న వారందరికీ అందుబాటులో ఉండే అత్యుత్తమ మరియు సమానమైన నేత్ర సంరక్షణా వ్యవస్థలను రూపొందించాలి” అనే లక్ష్యంతో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం.

ఈ లక్ష్యం అనుసరణలో ఎల్విపిఇఐ డాక్టర్లు మరియు శాస్త్రవేత్తలు నేత్ర పరిశోధనలో అత్యాధునికీకరణ దిశలో కృషి చేస్తున్నారు. తన ఐదు-శ్రేణి “నేత్ర ఆరోగ్య పిరమిడ్” నమూనాద్వారా, సంస్థ ఇప్పటివరకూ 3 కోట్ల 89 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం. మరింత సమాచారానికి సంస్థ వెబ్సైట్ www.lvpei.org ని సందర్శించండి.